# యేసు జీవిత సూత్రాలను మన అలవాట్లుగా చేసుకోవటం

## Making Jesus' Life Principles Our Habits

లేఖనం: మత్తయి 7:24-27

### ఉపోద్ఘాతం

యేసు తన అభిమాన మరియు ప్రభావవంతమైన బోధనా పద్ధతులలో ఒక దానితో కొండ మీద ప్రసంగమును ముగించాడు. ఆయన లోకానికి ఒక ఉపమానాన్ని ఇచ్చాడు; అయిననూ, యేసు ప్రసంగ సందర్భమునందు వారి జీవితాలలో ఆయన ఉపమానం పని చేసేలా చేయగలుగు ప్రజలు కేవలం క్రైస్తవులు మాత్రమే. "యీ నా మాటలు" అని యేసు పలికిన పలుకు మత్తయి నమోదు చేసిన యేసు ప్రసంగంలోని పూర్తి సారాంశాన్ని సూచిస్తుంది. అలాగే 1వ భాగం, మొదటి పాఠం యొక్క ప్రారంభ పలుకులలో ఈ నియమాలు లేదా ఈ జీవిత సూత్రాలు కేవలం శుద్ధమైన హృదయాలపై మరియు శుద్ధమైన మనస్సులపై మాత్రమే వ్రాయబడగలవు అని చెప్పబడింది. క్రైస్తవులలో వైఖరులు మరియు గుణ లక్షణాలు అభివృద్ధి యగుచుండగా, అవి మన దైనందిన జీవితాలలో మన సాధకముగా (practice) మారతాయి. మన విలువలకు మరియు మన ప్రపంచ దృక్పథానికి అనుగుణ్యమైన మన సాధకములు గుర్తించే లక్షణాలను (identifying charachteristics)ఉత్పత్తి చేస్తాయి. వారి అభ్యాసాలు సాధారణంగా వారి అలవాట్ల వలె సూచించబడతాయి. ప్రజలు వారి అలవాట్ల చేత గ్రహించబడతారు మరియు గుర్తించబడతారు.

మన వ్యక్తిగత లక్ష్యంగా యేసు బోధించిన మాదిరికరమైన క్రైస్తవ వ్యక్తిత్వ దృక్పథాన్ని అభివృద్ధిపరచుకొను నిమిత్తం యేసు ప్రసంగ సారాంశాన్ని మనం తిరిగి పునఃపరిశీలన చేద్దాం. యేసు ఆయన బోధించిన సమస్తమైయున్నాడు. ఇది కొంత మంది క్రైస్తవులకు భారం కావచ్చు; అయిననూ, మన లక్ష్యం వలె ఉపయోగించటానికి పరిపూర్ణమైన సూత్రాలను దేవుడు ఎల్లప్పుడూ మన కిచ్చుచున్నాడని మన మనస్సులో ఉంచుకోవాలి. యేసు వలె అభివృద్ధి చెందు మన లక్ష్యము కొరకైన మార్గం అనేది క్రైస్తవులు కలిగియుండు కొనసాగింపబడే జాబితాలో ఎదుగుదల ప్రక్రియయైయున్నది. "ప్రపంచ సమయము యొక్క మన తరగతి గదిలో" మనం పరిశుద్ధపరచబడు కృపను మరియు విశ్వాసం ద్వారా నీతిమంతులుగా తీర్చబడటంతో పాటు పరిశుద్ధాత్మ సహవాసాన్ని కలిగియున్నాము (తీతు 3:4-7). పరిశుద్ధతలో ఎదుగుచుండగా పరిశద్ధునిగా ఉండే స్థితిని మనం ఆనందిస్తాము (కొలొస్స. 1:2). మన అలవాట్లను వృద్ధి చేసుకుంటున్న సమయంలో మనం నీతిమంతులమైన ప్రజలుగా లెక్కించ బడతాము (రోమా 8:31-33). దేవుడు తన పరిశుద్ధాత్మ చేత నివసించే ఆలయం మనమే (1 కొరింథీ. 3:16).

మత్తయి 5:3-12లో ఉన్న ఎనిమిది ఉద్రేక వైఖరులను గూర్చి ఉన్న 2వ భాగంలోని ప్రతి పాఠం నుండి ఒక సంగ్రహము (excerpt) ను తీసుకోవడం చేత మనం ఈ పాఠాన్ని ప్రారంభిద్దాం. మనం ఈ వైఖరులన్నింటిని ఒక వ్యక్తిత్వంలోనికి కలపాల్సిన అవసరత ఉంది.

మనం వైఖరులను పునఃపరిశీలన చేసిన తర్వాత మన గుణాన్ని బలపరచడానికి పని చేసే ప్రతి వైఖరిని అభివృద్ధి పరచుట కోసం యేసు ఎలా ప్రతిఫలాన్ని ప్రకటించాడో మనం పరిగణిద్దాం. మత్తయి ఐదవ అధ్యాయంలో యేసు బోధించిన పూర్తియైన క్రైస్తవ వ్యక్తిని దృష్టించడమే మన గురి. మన అలవాట్లను దృఢపరచు ఆరోగ్యకరమైన ఉద్రేకాలు మరియు గుణలక్షణాలు యేసు చెప్పిన "బండ మీద యిల్లు" కు పర్యాయ పదాలు. యేసు బోధలు మరియు జీవితం క్రైస్తవ జీవిత భవనానికి "మూలరాయి" అనేది మనల్ని ఆశ్చర్యపరచనక్కరలేదు (మత్తయి 16:18; 1 కొరింథీ. 10:4; 1 పేతురు 2:6-8). ఈ పాఠంలో మన గురి ఏమిటంటే నీతి నిమిత్తం హింసించబడే ఉద్రేక వైఖరిని అభివృద్ధిపరచుకునే విలువను ఒక ఆశీర్వాదంగా తిరిగి నొక్కి ఒక్కాణించటమై వుంది.

### పాఠం

మన వాక్య భాగంలో "చేయుట" (practice) అనే పదాన్ని యేసు వాడాడు. ఇది మంచి అలవాటుకు పర్యాయ పదం. అలవాటు అంటే మన గుణం పని చేసే తీరు. వివిధ సందర్భాలలో మనం ఎన్నుకునే మరియు నిర్వహించే ఒక ప్రవర్తనకు ఇది వ్యత్యాసంగా ఉండవచ్చు. పరిస్థితిని బట్టి మన ప్రవర్తనను మనం సరి చేసుకోవచ్చు. అలవాట్లు అనేవి జీవిత పరిస్థితి పట్ల ఉన్న మన వైఖరుల నుండి బయటికి వచ్చే ప్రవర్తనలైయున్నవి. ఈ పరిస్థితిని గూర్చి మనం కలిగియున్న వైఖరి మన విలువ పద్ధతి నుండి వచ్చే సంపూర్ణ దృక్పథం నుండి పారుతుంది. మనం జీవితంలో దేనికి విలువనిస్తామో మరియు ఒక విధమైన పరిస్థితులను గూర్చి మనం ముందుగా రూపొందించుకున్న అభిప్రాయాలు (preconceptions) అనేవి ఈ జీవితం ఎదుర్కొంటాయని మనం దృష్టిస్తున్న కిటికీని లేదా సంపూర్ణ దృక్పథాన్ని రూపొందిస్తాయి. కాబట్టి, ఇది ఒక ప్రవర్తనలో గాని అలవాటులో గాని దానికదే వ్యక్తమగు ఒక ఉద్రేక వైఖరిని అక్రమమైనదిగా చేస్తుంది.

ఒక మంచి అలవాటులో మూడు విభాగాలున్నాయి: మొదటిగా, ఇవ్వబడిన పరిస్థితిలో ఏం జరగాల్సి వుందో అనే దానిని గూర్చి నిశ్చితాభిప్రాయమును కలిగి వుంటుంది. రెండవదిగా, చేయడానికి మనకు తెలిసిన దానిని చేయటం ఎలా అనే దానిని గూర్చి ఉంది. మనం తగిన వారమేనా? ఏమి జరగాల్సి వుందో దానిని ప్రదర్శించుటకు మనం తప్పక నైపుణ్యతను కలిగియుండాలి. మూడవది కర్తవ్యాన్ని ప్రదర్శించుటకై సమయాన్ని మరియు శక్తిని కేటాయించుటకు ఒకని ఇష్టం. ఈ పాఠంలో ఇష్టత/సమ్మతి (willingness) అనేది మూల పదమై వుంది. ఇది "మూర్ఖపు పట్టుదల" (willfulness) కు వ్యతిరేకంగా నిలబడుతుంది.

ఏమి జరగాల్సి వుందో దాని కొరకు ఇది మన కోరిక లేదా వాంఛయై వుంది. మన పట్టుదల, కోరిక అనేవి మన శరీరం కోసం మనం కలిగియున్న క్రమశిక్షణా స్థాయిని దృఢపరుస్తాయి. అలవాట్లు మన శరీరాల చేత ప్రదర్శించబడతాయి (యాకోబు 2:12). సాధకము చేయడం అనేది నేర్చుకోవడంలో మూడవ మూలకమై వుంది.

"ఆత్మవిషయమై దీనత్వము" అనే ఉద్రేక వైఖరితో యేసు తన ప్రసంగాన్ని ప్రారంభించాడు. ఈ ఉద్రేకం ఇతర ఏడు ఉద్రేకాల వలెనె ప్రజలు వారి స్వాభావిక అవసరతలను తీర్చుకునే నిమిత్తం వారి ప్రయత్నంలో వారెదుర్కొను పరిస్థితికి వారు ప్రతిస్పందించునప్పుడు ప్రజలు వృద్ధిచేసుకునేది లేదా వృద్ధిచేసుకోనిదై వుంది. ఈ ఉద్రేకాలు సంతోషంగానో లేదా సంతోషం లేనివిగానో వృద్ధిచెందుతాయి. మన వ్యక్తిత్వాలను నిర్మించగల వైఖరిగా అవి మారిపోతాయి. కాబట్టి, **"ఆత్మ విషయమై దీనత్వము"** అనే వైఖరిని నేర్చుకున్న ప్రజలు ఈ దృష్టిని దేవుని పట్ల, మానవాళి పట్ల మరియు విశ్వం పట్ల కలిగియుంటారు. దీనికి వ్యతిరేక వైఖరి "నాకంతా తెలుసు".

ఆత్మ విషయమై దీనత్వమనే వైఖరికి దాని మూలం సాధకము చేసే విశ్వాసంలో ఉంది. విశ్వాస ద్వారము గుండా ఒక శ్రేష్టమైన జీవిత దర్శనాన్ని ప్రజలు చూస్తారు. మరియు యేసు బోధలలో ఉన్న తమ విశ్వాసంతో సాధకం చేస్తారు. క్రైస్తవులకు విశ్వాసముంది -ఇది ఒక ఆరోగ్యకరమైన ఉద్రేకమై వుంది, ఎందుకంటే అది ఆరోగ్యకరమైనదని యేసు కూడా చెప్పాడు; కాబట్టి ఆయన బోధించిన వైఖరులను గూర్చి "ఆత్మ విషయమై దీనత్వాన్ని" మనం కలిగియున్నాం.

ఇతరుల ఆత్మీయస్థితి కొరకై దుఃఖించే వైఖరి అనేది ప్రేమ (అగాపే) మీద ఆధారపడి ఉంటుంది. క్రైస్తవులు తండ్రియైన దేవునిలో మరియు యేసుక్రీస్తులో విశ్వాసాన్ని కలిగియున్నారు. క్రైస్తవులు తండ్రియైన దేవుడ్ని, యేసుక్రీస్తును ప్రేమిస్తున్నారు. యేసు తన గొప్ప ప్రసంగంలో బోధించిన ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరుల కొరకు మన విశ్వాసం మరియు ప్రేమ అనేవి నారుమడిగా ఉన్నాయి. మన విశ్వాసం, ప్రేమ అభివృద్ధి చెందుతున్నప్పుడు మన ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులు కూడా బలపరచబడతాయి. దాని ఫలితమే సంతోషం కలిగిన క్రైస్తవుడు.

ఇతరుల భౌతిక మరియు ఆత్మీయ అవసరతల కొరకు ఈ **దుఃఖించే** వైఖరి మానవ వ్యక్తిత్వంలో ఎక్కడ ఉగ్రమవుతుంది (impetus)? మనం ఈ దుఃఖించే వైఖరితో జన్మించియుండలేదు; అయిననూ, ఇది ఒకని జీవితంలో చాలా త్వరగా ప్రారంభమై వృద్ధి చెందగలదు. చిన్న వయస్సులో ఇతరుల కొరకు దయ లేకుండా ఉండే పిల్లలు ఎవరు? ఈ స్వాభావిక లక్షణం పిల్లల చేత వ్యక్తపరచబడటానికి అనుమతించబడితే, నిర్ణయం తీసుకొనే లక్షణాలు పరిపక్వత చెందుచుండగా - ఈ దుఃఖపడే వైఖరి కూడా వృద్ధియవుతుంది. దుఃఖపడే వైఖరి అనేది స్వాభావికంగా వచ్చిన లక్షణం కాదు కాని జాలిని కలిగియుండడమనేది స్వాభావికమైనది. జాలిపడడానికి ఉండే అక్కర అనేది స్నేహితుల కొరకైన మన స్వాభావిక అవసరతలో ఒక భాగమైయుండవచ్చు. దుఃఖపడే వైఖరి ఏ వ్యక్తికావ్యక్తి వృద్ధి చేసుకునే వైఖరి.

"ప్రావుస్" అనే గ్రీకు పదం సాత్వికము, తగ్గింపు మరియు మృదుత్వము అని తర్జుమా చేయబడింది. "నా యిష్టప్రకారము కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్ము" అని చెప్పటాన్ని బట్టి దాని ఉపయోగం యొక్క అంతర దృష్టిని యేసు మనకిచ్చాడు. మన పాపాల నిమిత్తం ఆయన సిలువకు వెళ్లే ముందు రాత్రి ప్రార్థనలో ఆయన మన తండ్రియైన దేవునితో మాట్లాడుచుండెను (మార్కు 14:36). **సాత్వికము** అనేది ఆత్మలో ఒక గుణమైయున్నది. ఆ గుణంలో మనం దేవుని వ్యవహారాలను మంచిగా అంగీకరిస్తాం. దేవుని ఆత్మీయ నియమాలతో విభేదించని ప్రభుత్వ సామాజిక నిబంధనలను మనం అంగీకరిస్తాము. సాత్వికము అనేది దైవత్వాన్ని కలిగియుండటానికి అవసరమైయున్నది. ఇది దేవుడ్ని సంతోషపెట్టడానికి మన మనస్సులో ఉండే అలవాటు. "సంతుష్టి సహితమైన దైవభక్తి గొప్ప లాభసాధకమై యున్నది" 1 తిమోతి 6:6.

"తృప్తిపొందుట" మరియు **"ఆకలి దప్పులు"** అనే పదాలను ఒకే వాక్యంలో యేసు ఉపయోగించడానికి కారణం -మన స్వాభావిక అవసరతలను గూర్చి ఆయన బహు జాగ్రత్త కలిగియున్నాడు. ఆయన ద్వారా సమస్తమును సృష్టించబడింది గనుక యేసుకు మానవాళి గూర్చి పూర్తిగా తెలుసు అనే విషయం మనల్ని ఆశ్చర్యపరచక పోవచ్చు (కొలొస్స. 1:16). స్వాభావిక అవసరత మన పుట్టుకతో పాటుగానే వచ్చిందని ఈ పాఠంలో నిర్వచించబడింది. మరొక మాటలో, ఇది నేర్చుకొన్న అవసరత కాదు. ఇది ప్రజల పరిస్థితిలో సంతృప్తిని కోరి వారిని ప్రేరేపించేదిగా ఉంది. మన కోరిక లేదా అవసరత ఎంత బలమైనదిగా ఉంటుందో అంతగా మన సంతోషం దాని సంతృప్తి మీద ఆధారపడి వుంటుంది.

మన స్వాభావిక కోరికలు ఎంతగా సంతృప్తి చెందుతాయో అనే దాని మీద మన సంతోషం ఆధారపడి వుంటుందని ఆధునిక మనస్తత్వ శాస్త్రం చెప్తుంది. ఆకలి, దప్పిక అనేవి ప్రజలు "భౌతిక అవసరతల"లో కలిగియున్న విభాగంలో చాలా బలమైన స్వాభావిక అవసరతలైయున్నవి. "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును" అని మత్తయి 6:33 లో యేసు చెప్పటాన్ని బట్టి ఈ మానవ అవసరతను గూర్చి తన వ్యాఖ్యలను సంక్షిప్తపరిచాడు. మన సంతోషానికి సంబంధించి నీతికి యేసు ఎంత ప్రాధాన్యత ఇచ్చాడో మన భౌతిక అవసరతల కొరకైన ఆహారం మరియు నీరుకు సంబంధించి కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చాడు.

ఇప్పుడు మనం క్రైస్తవ గుణాన్ని పరిశీలిద్దాం. బలమైన గుణం కొరకైన పునాది అనేది ప్రతి వైఖరిని అభివృద్ధి పరచుకొను వ్యక్తి కోసం యేసు పేర్కొనిన ఎనిమిది ప్రకటనలపై రూపొందగలదు.

పైన చెప్పబడిన ఉద్రేక వైఖరులను ఆవరించిన వ్యక్తిత్వం గల క్రైస్తవుడు తన గుణం కొరకు ఆధారంగా ఈ క్రింద ఉన్న ఎనిమిది సంగతులను కలిగియుంటాడు. వారి పౌరస్థితి దేవుని పరలోక రాజ్యమందు ఉంది (ఫిలిప్పీ. 3:20). వారు "కనికరము చూపు తండ్రి" యొక్క ఓదార్పును కలిగి యుంటారు. 2 కొరింథీ. 1:3-5. వారు భూమిని స్వతంత్రించు కొనియున్నారు. వారికి సంపూర్ణ జీవితముంది, అంటే, ఒక వ్యక్తిగత క్రైస్తవుని పుట్టుకతో పాటు వచ్చిన పరికరము (in-stinctual equipment) అంతయు వారి నాలుగు సామర్థ్యాలతో పటిష్టపరచ బడుతూ ఉంటుంది; అవి -మనస్సు, హృదయం, మనస్సాక్షి మరియు శరీరం. భూమిని స్వతంత్రించుకొని సంపూర్ణ జీవితాన్ని కలిగియుండటమంటే యేసు భావమేమిటో తెలుసుకోవడానికి పౌలు వివరణను దయచేసి పరిగణించండి.

> *మీరు మూర్ఖమైన వక్రజనము మధ్య, నిరపరాధులును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, సణుగులును సంశయములను మాని, సమస్త కార్యములను చేయుడి. అట్టి జనము మధ్యను మీరు జీవ వాక్యమును చేత పట్టుకుని, లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు.*
>
> *ఫిలిప్పీ. 2:14-16.*

దేవుడు తన స్వంత నీతిపట్ల విశ్వాస్యత గలవాడని ప్రజలు గ్రహించినప్పుడు వారు నిజమైన నీతిని కనుగొనెనని వారు విశ్వాసాన్ని కలిగియుంటారు. వారి స్వంత ప్రవర్తనను వృద్ధి చేసుకుంటున్న సమయంలో దేవుని నీతి దానమును వారు కలిగియుండగలరని వారికి చెప్పబడినప్పుడు, అది ప్రాణానికి చెప్పజాలని సంతృప్తిని ఇస్తుంది.

యేసుక్రీస్తు నందు మరియు తండ్రియైన దేవునియందు విశ్వాసం కలిగి యుండటం అనేది క్రైస్తవులందరి వ్యక్తిత్వాల కొరకు పునాదివలె ఉండగా, ఒక క్రైస్తవునిలో ఈ ఉద్రేక వైఖరులు వృద్ధి చెందుతున్నప్పుడు, అతని లేక ఆమె యొక్క అలవాట్లు దేవుని నీతిలో అభివృద్ధిఅవుతాయి (మత్తయి 7:24). యేసు, దేవుని కుమారుడనేది వాస్తవమైతే, ఆయన బోధలు మంచి మానసిక ఆరోగ్యాన్ని అను గ్రహిస్తాయని తప్పక నమ్మాలి. నిజానికి దీని అర్థమేమిటంటే ఒకని వ్యక్తిత్వాన్నిభయం లేదా కోపం అధిగమించినప్పుడు, సంతోషం లేకపోవుట మరియు బలహీన గుణం అనేది ఫలితంగా వస్తుంది. విశ్వాస ప్రేమలు అధిగమించు వైఖరులైనప్పుడు, సంతోషము మరియుదృఢచిత్తము రుజువుగా ఉంటాయి. ఉద్రేక వైఖరులను గూర్చిన యేసు బోధలు మానసికంగా ఆరోగ్యకరమైయున్నవి. ఎందుకంటే వాటి మూలములు విశ్వాసంలోను ప్రేమలోను ఉన్నవి. ఆయన బోధలు మానవుని మనస్తత్వ శాస్త్రం నుండి వచ్చాయో లేదా దేవుని యొద్ద నుండి వచ్చాయో తెలుసుకొనుటకు ఆయన బోధలను ప్రయత్నించాల్సిందిగా మానవాళికి యేసు సవాలు చేసాడు (యోహాను 7:17).

**కనికరముగల** వైఖరి అంటే ఒక వ్యక్తికి ఏదో ఒక మంచి చేయడాన్ని బట్టి, మంచి చేసే వ్యక్తి యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్తు సంతోషం కొరకు సహాయం చేసేదై వుంది. ఇది ఎక్కువగా వారి భవిష్యత్తుకు సంబంధించి ఉంటుంది. కనికరంతో కూడిన క్రియ చేయటానికి ఒకడు తప్పక జ్ఞానాన్ని ఉపయోగించాలి (యాకోబు 3:13-18). ఎవరిపట్లనైనా కనికరం కలిగియుండటం అనేది ఎల్లప్పుడు వారు నిన్ను చేయమని కోరేది చేయడం కాదు. ఉదాహరణకు, పిల్లల అవిధేయతను బట్టి తల్లిదండ్రులు వారిని క్రమశిక్షణలో పెడితే తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల కనికరముగల వారైయున్నారు. క్రమశిక్షణ అనేది తల్లిదండ్రుల కనికరముగల వైఖరి యొక్క ఫలితమైయుండాలి (హెబ్రీ. 12:5-13).

కనికరం కలిగియుండటం అంటే ఇతరుల భవిష్యత్తుకు సహాయం చేసే వాటిని చేయడం మాత్రమే కాదు, కాని మన స్వంత భవిష్యత్తుతో కూడా చేయాల్సి వుంటుంది. మత్తయి 18:21-35లో పేతురుకు మరియు ఇతర శిష్యులకు యేసు బోధించిన ఉపమానం కనికరం గల వైఖరికి క్షమాగుణం ఎలా అవసరమో చూపిస్తుంది.

యేసు ఇతరులవైపు చూసినప్పుడు మన కోసం ఆయన శుద్ధహృదయ వైఖరిని కనుపరిచాడు. ఉండాల్సిన దాని కంటే ఎక్కువ సామర్థ్యత కలిగియున్న వ్యక్తిని ఆయన చూసాడు (లూకా 7:44-50). మనం ఇతరులను విశ్వసించినప్పుడు వారి భవిష్యత్తు జీవితం కొరకై మనం కలిగియున్న ఆశలను వారు చేరుటకు అది కారణమవుతుంది. సాధించుటకు అది వారిని పురికొలుపుతుంది.

యేసు చెడును చూడకుండా తన కన్నులు మూసుకోలేదు. ప్రజలు ఎలా మారగలరో యేసు చూసాడు. యేసు అతడు మారగలడని ఎరిగిన వ్యక్తిత్వాన్నే పేతురు అభివృద్ధిపరచుకున్నాడు. కనుక చెడును చూడకుండా మన కన్నులు మూసుకోనక్కరలేదు కాని దానిని గద్దించి అది పోయేలా దేవుని చిత్తం కోసం చూడాలి. ఏ ఒక్కరూ నశించాలని ఆయన ఇష్టపడటంలేదు (1 తిమోతి 2:4).

సమాధానం అనేది దేవుడు మరియు మానవుడు మధ్య గల సంతోషకరమైన సంబంధం (రోమా 5:1). ఇది ప్రజల మధ్యలో ఉన్న అదే విధమైన సంబంధాన్ని కూడా వివరిస్తుంది. అంతకు ముందు ఉనికిలో లేని సంతోషకరమైన సంబంధాన్ని తీసుకువచ్చి దానిని కొనసాగేటట్లు చేయగలవాడే **సమాధానపరచువాడు**. సమాధాన పరచువారు సమాధాన సంబంధాన్ని తెచ్చి ఈ పరిస్థితి కొనసాగేలా కారణమవుతారు.

యేసు చెప్పిన చివరి ధన్యత బాగా కష్టతరమైన సవాలై ఉండవచ్చు. యేసు బోధించిన ఏడు అందమైన వైఖరులను కలిగియున్న వ్యక్తి ఖచ్చితంగా ప్రతి ఒక్కరి చేత ప్రేమించబడతాడు. అయిననూ, మనం హింసను ఆశించాలని యేసు మనల్ని హెచ్చరిస్తున్నాడు. **నీతి నిమిత్తం**

హింసింపబడుట ఆశీర్వాదమనే ఉద్రేక వైఖరితో మనకు కలిగే హింస అనేది తప్పకుండా హత్తుకొనబడాలి.

ఒక సూత్రాన్ని ప్రయోజనమైనదిగా ప్రజలు చూడలేకపోతే వారి అలవాట్లలో ఈ సూత్రాన్ని వారు ఉపయోగించరు అనేది మనమందరము ఒప్పుకొనే వాస్తవము. యేసుక్రీస్తు చెప్పిన ధన్యతలు వ్యక్తిత్వ అభివృద్ధి కొరకు ఉద్దేశించబడినవి. వ్యక్తిత్వం అనేది అలవాట్ల రూపంలో వ్యక్తపరచబడుతుంది (మత్తయి 7:17, 24). క్రైస్తవులమైన మనం యేసు పరిచర్య యొక్క గురిని గూర్చిన దృష్టిని కోల్పోయినప్పుడు, మనం శోధన చేత వచ్చే క్రమశిక్షణను ఏ మాత్రం అంగీకరించము. అయిననూ, యేసుక్రీస్తు యొక్క వ్యక్తిత్వాన్ని, గుణాన్ని వృద్ధిచేసుకోవాల్సిన అవసరత ఉంది (కొలొస్స. 1:27). మన నిత్యమైన వారసత్వంతో కూడిన కుమారత్వం అనేది శ్రమ కొరకు బహుమానమై వుంది (ప్రకటన 21:7). యేసు వ్యక్తిత్వాన్ని మన గురిగా కలిగియుండి, ఈ లోకంలో మన జీవితాన్ని దృష్టించినప్పుడు, శోధనల యొక్క అవసరతను మనం గ్రహిస్తాం. ఇది నేర్చుకొనే ప్రక్రియ. ఈ నేర్చుకొనే ప్రక్రియ మన అనుదిన జీవితమైయున్నది. లోకం మన తరగతి గది. మధ్యలో విశ్రాంతి తీసుకొనే సమయాలు లేవు. తీర్పుదినం బహుమానాల కొరకైన దినంగా ఉంటుంది.

యేసు బోధించిన చివరి నాలుగు ధన్యతలతో క్రైస్తవ గుణాన్ని బలపరచుకోవటం వలన కలిగే ప్రతిఫలాలను చూద్దాం. క్షమించడానికి గుణబలాన్ని మనం కల్గియున్నాం మరియు కనికరము కలిగియుంటాము. "అందరి యెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతాస్థితిలో మూసివేసి బంధించియున్నాడు". రోమా 11:32. "క్రీస్తు నందు" మరియు క్రీస్తు ద్వారా మానవాళికి దేవుని ప్రేమ మరియు ఆయన కనికరం అందుబాటులోకి వచ్చాయి. దయచేసి రోమా 9:22-24; 11:16-21 చదవండి. దేవుని కనికరమును బట్టి మన స్వంత ఎరుగని పాపాలు మరియు బలహీన పాపాల అపరాధం నుండి మనం విడిపించబడ్డాము. దైవత్వం యొక్క పూర్తి సహాయంతో మన స్వంత కళ్లల్లో ఉన్న "దూలము"ను మనం తొలగించు కోగలము, అందుచేత ఇతరులలో మనం దేవుడ్ని చూడగలము. అలాగే దేవునికి సంబంధించింది కానిదేదో కూడా చూసి వారిలో వారు "ఉప్పు మరియు వెలుగు" అనే ఫలాన్ని ఫలించేలా మనం వారికి సహాయపడగలం. దేవుడు క్రైస్తవులతో సమాధానపడినాడు; ప్రతిఫలంగా, మనం దేవుని కుమారులమై యున్నాము. తండ్రి వలె, కుమారుని వలె మనం ఇతరుల కోసం సమాధానపరచే వారమైయున్నాము.

ఫిలిప్పీ. 2:14-16లో మన కోసం పౌలు సంక్షిప్తపరచిన వాటిని మన గుణం కొరకు వీటిని చేర్చుకుందాం. అప్పుడు యేసు ఈ క్రింది విధంగా చెప్పిన దానిని మనం అంగీకరిస్తాము:

> *మీరైతే ఎట్టివారిని గూర్చియైనను నిరాశ చేసికొనక మీ శత్రువులను ప్రేమించుడి, మేలు చేయుడి, అప్పు ఇయ్యుడి, అప్పుడు మీ ఫలము గొప్పదైయుండును, మీరు సర్వోన్నతుని కుమారులై యుందురు. ఆయన, కృతజ్ఞత లేనివారి యెడలను దుష్టుల యెడలను ఉపకారియై యున్నాడు. కాబట్టి మీ తండ్రి కనికరముగల వాడై యున్నట్టు మీరును కనికరముగలవారై యుండుడి. లూకా 6:35, 36.*

ప్రతి క్రైస్తవుని కడపటి లక్ష్యం ఇలా ఉండాలి, "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు." ఈ లక్ష్యాన్ని కారణం లేని లక్ష్యంగా ఉన్నట్లు యౌవనస్థులు చూడరు. వాస్తవానికి, ఈ వైఖరిని తమ పిల్లలు కలిగియుండాలని తల్లిదండ్రులు ఆశిస్తారు. అలాగే వారి పిల్లలు ఎప్పుడైతే తమ లక్ష్యాలను మార్చుకుంటారో, అప్పుడు తల్లిదండ్రులు విచారపడతారు. స్పష్టంగా, యేసు క్రైస్తవుల కోసం చాలా హెచ్చైన ప్రామాణికమును ఎన్నుకున్నాడు. యేసు ఆశించిన దాని యొక్క వాస్తవికతను అంగీకరించేలా మనకు సహాయం చేయటానికి అపొస్తలుడైన యోహాను యొక్క వ్యాఖ్యానాలు సరియైనవే.

> *మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము. ఆయనను ఎరిగి యున్నానని చెప్పుకొనుచు, ఆయన ఆజ్ఞలను గైకొననివాడు అబద్ధికుడు; వానిలో సత్యము లేదు. ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను; ఆయనయందు నిలిచి యున్నవాడని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో అలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు. మనమాయనయందున్నామని దీని వలన తెలిసికొనుచున్నాము.*
>
> *ప్రియులారా, మొదటనుండి మీకున్న పూర్వపు ఆజ్ఞనే గాని క్రొత్త ఆజ్ఞను నేను మీకు వ్రాయుటలేదు; ఈ పూర్వపు ఆజ్ఞ మీరు వినిన వాక్యమే. మరియు క్రొత్త ఆజ్ఞను మీకు వ్రాయుచున్నాను. చీకటి గతించుచున్నది, సత్యమైన వెలుగు ఇప్పుడు ప్రకాశించుచున్నది గనుక అది ఆయన యందును మీ యందును సత్యమే. 1 యోహాను 2:3-8*

పరలోకమందు బిడ్డలను కలిగియుండటానికై దేవుని ప్రణాళికను సంపూర్తి చేయడానికి యేసుక్రీస్తు వచ్చాడు. ఇవి అంత్యదినములు (2 పేతురు 3:3). క్రైస్తవులలో దేవుని ప్రేమ సంపూర్తి చేయడమనేది క్రొత్త ఆజ్ఞ కావచ్చు (1 యోహాను 4:16:18). మన దృష్టిని ప్రతిఫలంపై పెట్టినట్లయితే, యేసు సిలువపై చేసినట్లుగా మన శత్రువును ప్రేమించడాన్ని మనం అంగీకరించగలము. మనం గనుక దానిని ఒక లక్ష్యంగా తృణీకరించినట్లయితే యేసు బోధలలో మనం విశ్వాసాన్ని కోల్పోయినట్లే. "మీరు ఇష్టపడే సూత్రాలను మీ జీవితం కొరకు పాటించండి నేను మీతో పాటే ఉంటాను" అనే మాటలతో యేసు తన ప్రసంగాన్ని ముగించలేదు. ఆయన చెప్పింది ఏమిటంటే, "మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును?" మత్తయి 5:46.

మనం తప్పక దృష్టించాల్సిన మూల పదం "ఫలం". మరలా, ఈ సూత్రం పిల్లల్ని పెంచడానికి తల్లిదండ్రులు అర్థం చేసుకుంటారు. మన తండ్రియైన దేవుడు తన బిడ్డల కొరకు ఏర్పాటు

చేసిన పరిశుద్ధపరచబడు కార్యక్రమాన్ని తల్లిదండ్రులు తరచుగా ముందు వెనుకకు (reverse) త్రిప్పుతారు. పిల్లల జీవితాలలో తమ తల్లి దండ్రులు చాలా ముఖ్యమైనవారని తెలుసుకునేలా తల్లిదండ్రులు వారి బిడ్డలపై బహుమానాల జల్లు కురిపించవచ్చు. సాధారణంగా ఇది స్వార్థాన్ని మరియు అత్యాశను హెచ్చిస్తుంది. సంతోషపరచడాన్ని మనం ఆలస్యం చేయాలని దేవుడు అడుగుతున్నాడు. క్రైస్తవులు మొదట బాధను అనుభవించడం నేర్చుకోవాలి ఆ తర్వాత ఆనంద ఫలం ఆశించబడగలదు. ఇది క్రమశిక్షణకు పిలుపునిస్తుంది. ఎందుకంటే "మొదట పని చెయ్యి తర్వాత ఆడు" అనే భావన బాధాకరమైనది. ప్రజలు బాధను తప్పించు కోవడానికి ప్రయత్నిస్తారు. వాస్తవానికి, చాలా సందర్భాలలో చిన్న బాధలను తప్పించు కోవడానికి వారు గొప్ప బాధలను అనుభవిస్తారు.

యౌవన పురుషులను మరియు యౌవన స్త్రీలను తారలుగా ఎలా చేయాలో ఆటలు నేర్పించే శిక్షకులకు (sports coach) తెలుసు. మొదటి పాఠం ఏమిటంటే గెలిచే ఆనందానికి ముందు శ్రమ వస్తుంది. అపొస్తలుడైన పౌలు చెప్పాడు, "ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేనే భ్రష్టుడనైపోదునేమో అని నా శరీరమును నలగగొట్టి, దానిని లోపరచుకొనుచున్నాను." 1 కొరింథీ. 9:27. పౌలు సువార్తను బోధించే ఒక బోధకుడు. ప్రజలు బాప్తిస్మం పొందడానికి ముందు వారిని పశ్చాత్తాపానికి తీసుకురావడానికి అతడు ప్రజలకు బోధించింది ఇదే. ఈ విధమైన పశ్చాత్తాపాన్ని తెచ్చే నిమిత్తం అతడు యేసు వలె ఫలాన్ని గూర్చి ఒక స్పష్టమైన దృష్టిని వారికి ఇచ్చాడు. ఫలం ఏమిటంటే, "మీరు మహోన్నతుని కుమారులవుదురు."

దేవుడు పరిపూర్ణుడైయున్నట్లుగా ఉండే లక్ష్యాన్ని క్రైస్తవులు ఎన్నటికీ చేరుకోరు, కాని మనం "ప్రామాణికమును తక్కువ" చేయగలం అని మాత్రం తలంచకూడదు. యేసు తన కొరకు లక్ష్యాన్ని తగ్గించుకోలేదు. దేవుని చిత్తాన్ని జరిగించే ఆయన లక్ష్యాన్ని ఆయన వదిలివేసినట్లయితే ఆయన మన పాపపు బలిగా, ప్రధాన యాజకునిగా మరియు రాజుగా అర్హత పొందేవాడు కాదు. "నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమి యందును నెరవేరును గాక." (మత్తయి 6:10) అని ప్రార్థించమని ఆయన క్రైస్తవులకు బోధించాడు. మనం పరిపూర్ణులైయుండటమే దేవుని చిత్తం. ఫలం ఎంతో గొప్పదైయుంటుంది. శ్రమల చేత దేవుని క్రమశిక్షణ అనేది "మనల్ని ద్వేషించు వారిని ప్రేమించుటకు" అవసరమైన ఆరోగ్యకరమైన ఉద్రేక వైఖరులను మరియు బలమైన గుణమును అభివృద్ధి చేసుకొనుటకు సాధకము చేసేదైయున్నది.

"నా నిమిత్తము జనులు మిమ్మును నిందించి హింసించి మీ మీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునప్పుడు" (మత్తయి 5:11) అనే సమయం కొరకు మనల్ని మనం సిద్ధపరచుకొనుటకు యేసు ఉపమానం మనకు బోధిస్తుంది. "తుఫానులు" ప్రారంభం కాకమునుపే ఆరోగ్యకర వైఖరులు మరియు బలమైన గుణం అనే పునాదిని ఇప్పటికే గనుక మనం వేసుకోకపోతే, ఈ శ్రమలో నిలబడగలిగే విధానంలో మనం ప్రవర్తించము. తప్పక వచ్చే తుఫాను కొరకు మనం సిద్ధపడినప్పుడు, మన కోసం తుఫాను ఒక నేర్చుకొనే సాధకమైయున్నది. తుఫాను బలానికి సమానంగా మనం మారతాం మరియు ఇది తర్వాత తుఫాను కోసం మన పునాదిని బలం కలిగినదిగా (solidify) చేస్తుంది. మన చివరి తుఫాను అయినటువంటి మరణం మనకు సంభవించే వరకు లేదా యేసు వచ్చే వరకు తుఫానులు రావడం కొనసాగటం జరుగుతుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1. యేసు చెప్పిన మాదిరికరమైన క్రైస్తవ వ్యక్తిని గూర్చిన దృష్టిని మనమెక్కడ కనుగొనగలం?
2. మాదిరికరమైన క్రైస్తవ వ్యక్తిత్వపు గుణగణాలను (character qualities) మనమెక్కడ కనుగొనగలం?
3. గుణాన్ని బలపరిచే ఎనిమిది సంగతులను పేర్కొనండి.
4. ఒక క్రైస్తవుని కంటిలో నుండి "దూలము" తీసివేయబడటమనేది అతనికి గాని ఆమెకు గాని దేవుణ్ణి చూసేలా ఎలా సహాయపడుతుంది?
5. మనల్ని మనం అభివృద్ధిపరచుకొనుటలో ఒక క్రైస్తవునికి గల కడపటి లక్ష్యం ఏమిటి?
6. ఒక ఆరోగ్యకరమైన అలవాటులో ఉన్న మూడు విభాగాలు ఏమిటి?
7. కోరుకున్న ప్రవర్తనకు ఒక అలవాటుకు తేడా ఎలా ఉంటుంది?
8. శ్రమల చేత క్రమశిక్షణను ప్రజలు పరిగణించక మునుపు స్పష్టం చేయబడాల్సిన అంశం ఏమిటి?
9. అపొస్తలుడైన యోహాను చేత ఇవ్వబడిన క్రొత్త ఆజ్ఞ ఏమై యుండవచ్చు?
10. అపనిందపడుటకు క్రైస్తవులు తమ విశ్వాసాన్ని బట్టి ఎలా మరియు ఎప్పుడు తమ్మును తాము సిద్ధపరచుకోవాలి?